

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

మంగళవారం

30 సెప్టెంబర్ 2025 పేజీలు : 08


## రైతన్నలకు అండగా నిలిచేది..

# కూటమి ప్రభుత్వమే

- రైతు ప్రభుత్వం అంటేనే గుర్తొచ్చేది తెలుగుదేశమే..
- బ్రాహ్మణక్రాకలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్



*జలదంకి, మేజర్‌న్యూస్ :*

జలదంకి మండలంలోని బ్రాహ్మణక్రాక గ్రామంలో ఖరీఫ్ సీజన్ సందర్భంగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ మహోత్సవంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రైతన్నలతో మాట్లాడుతూ.. రైతు ప్రభుత్వం అంటేనే గుర్తొచ్చే పేరు తెలుగుదేశం ప్రభుత్వం అని స్పష్టం చేశారు. రైతు రాబడి పెరిగే దిశగా.. రైతు కష్టాలు తగ్గించే దిశగా.. రైతు గౌరవం కాపాడే దిశగా.. తెలుగుదేశం ప్రభుత్వం ప్రతి అడుగూ వేస్తోందని ఆయన ఉద్ఘాటించారు. ఈ ప్రభుత్వం రైతన్నకు అండదండలుగా నిలిచి, వారికి రావలసిన ప్రతి హక్కు, ప్రతి లబ్ధి సమయానికి చేరేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని వివరించారు. అంతేకాకుండా అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతు జీవన ప్రమాణాలు మెరుగుపడేలా.. రైతు బిడ్డల భవిష్యత్తు బలపడేలా.. కృషి జరుగుతోందని చెప్పారు. అంతేకాకుండా రైతన్నలు ఆర్థికంగా బలపడే దిశగా -మిగతా 2లో

## అగ్నిప్రమాదంలో నష్టపోయిన
## బాధితులకు అండగా ఉంటాం

02





### శ్రీ సరస్వతి అమ్మవారిగా
## భువనేశ్వరి దేవి

*నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :*

నెల్లూరు మూలాపేటలో వెలసిన శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామి ఆలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రుల సందర్భంగా సోమవారం ఉదయం నవావరణ పూజ జరిపారు. అమ్మవారి ఆలయంలో విశేషంగా పుష్పాలంకరణ చేశారు. ఉదయం చండీ హెూమం అత్యంత వైభవంగా నిర్వహించారు. రాత్రి 7 గంటలకు శ్రీ భువనేశ్వరి అమ్మవారు శ్రీ సరస్వతి అమ్మవారి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో సంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారని కార్యనిర్వహణాధికారి అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.

### కొల్హాపూర్ మహాలక్ష్మీ అమ్మవారికి
## పట్టువస్త్రాల సమర్పణ

**బోర్డు ఛైర్మన్ బీఆర్ నాయుడుతో కలిసి పట్టువస్త్రాలు సమర్పించిన వేమిరెడ్డి దంపతులు**



*నెల్లూరు, మేజర్‌న్యూస్ :*

తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో మహారాష్ట్రలోని కొల్హాపూర్‌లో వెలిసిన శ్రీ మహాలక్ష్మీ అంబాబాయ్ అమ్మవారికి సారె, పట్టు వస్త్రాలు సమర్పణ కార్యక్రమం ఘనంగా జరిగింది. సోమవారం టీటీడీ బోర్డు ఛైర్మన్ బీఆర్ నాయుడు సారథ్యంలో ఇతర బోర్డు మెంబర్లు, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలు కొల్హాపూర్ వెళ్లి అమ్మవారిని దర్శించుకుని -మిగతా 2లో

### పీఎం ఆవాస్ యోజన పథకాన్ని
## సద్వినియోగం చేసుకోండి



కమిషనర్ వై.ఓ నందన్

*నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :*

ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకం ద్వారా సొంత స్థలం కలిగిన వారికి రూ.2.5 లక్షల రూపాయల వరకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి గృహ నిర్మాణాలకు తోడ్పడుతుందని, పథకాన్ని అర్హులైన ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సోమవారం నిర్వహించారు. కమిషనర్ వై.ఓ నందన్ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. టిడ్కో గృహ సముదాయాలలో అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలను పూర్తిచేసి త్వరలో ప్రజలకు అందించనున్నామని తెలిపారు. అదే విధంగా -మిగతా 2లో

# అగ్నిప్రమాదంలో నష్టపోయిన బాధితులకు అండగా ఉంటాం

## ఎమ్మెల్సీ పర్వతరెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు సంతపేటలోని పాత వస్త్ర మార్కెట్‌లో ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన అగ్ని ప్రమాదంలో అగ్నికి ఆహుతైన షాపులను వైసీపీ నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి సోమవారం సందర్శించి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితులతో మాట్లాడి.. జరిగిన నష్టం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధితులు 30 కుటుంబాలకు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి బియ్యం, నిత్యవసర వస్తువులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సంతపేట పాత వస్త్ర దుకాణంలో జరిగిన అగ్ని ప్రమాదం తో పేదలు ఎంతో నష్టపోయారని చెప్పారు. ఏ పూటకు ఆ పూట వ్యాపారం చేసుకుంటే తప్ప వారికి పూట గడవని పరిస్థితి అన్నారు. అగ్ని ప్రమాదంలో 30 షాపులు అగ్నికి ఆహుతి అయి నట్లు, 8 షాపులు వారు పూర్తిగా సర్వం కోల్పో యి రోడ్డున పడ్డారని, 22 దుకాణాలు పాక్షికంగా దెబ్బతిని వారు వ్యాపారాలు చేసుకోలేని స్థితిలో ఉన్నారని తెలిపారు. ఈ పరిస్థితుల్లో బాధితులు 2 నెలలపాటు వ్యాపారం చేసుకునే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ఒక్కొక్క దుకాణంలో బట్టలు కాలిపోయి తడిచిపోయి 2 లక్షలు మేర ఆస్తి నష్టం జరిగిందన్నారు. నష్టపోయిన బాధితులకు భరోసా కల్పించే దిశగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపు నుంచి నష్టపోయిన 30 కుటుంబాలకు బియ్యం నిత్యవసర వస్తువులు అందజేశామని తెలిపారు. ఘటన జరిగి నాలుగు రోజులవుతున్నా.. ప్రభుత్వం ఇంతవరకు బాధితులను ఆదుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. గత వైసిపి ప్రభుత్వం ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధితులకు అండగా నిలిచిందన్నారు. బాధితులకు అగ్ని ప్రమాదం జరిగి నాలుగు రోజులు కావస్తున్నా.. అధికార పార్టీ నేతలు ఇంతవరకు కంటి తుడుపు మాటలు చెబుతూ కాలం వెల్లదీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితులను ఆదుకోవాలన్న చిత్తశుద్ధి అధికార పార్టీ నేతల్లో కరువైందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బాధితులు ఒక్కొక్కరికి 2 లక్షల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో వైసీపీ కూడా బాధితుల పక్షాన అండగా నిలిచి జిల్లా కలెక్టర్‌కి జరిగిన నష్టం గురించి వివరించి బాధితులకు మరింత మెరుగ్గా ఆర్థిక సహాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అర్జీదారుల సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

## జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల - పిజిఆర్ఎస్‌లో ప్రత్యేక సౌకర్యాల పట్ల ప్రజల సంతృప్తి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** పలు సమస్యల పరిష్కారం కోసం.. జిల్లా కేంద్రానికి వచ్చే అర్జీదారుల సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లతో పాటు జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, డిఆర్వో విజయకుమార్, జడ్పి సిఇవో మోహన్ రావు, డ్వామా పీడీ గంగా భవాని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ.. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు పరిష్కరించాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు. పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో అర్జీదారులకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాఅధికారులు పాల్గొన్నారు.

**పిజిఆర్ఎస్‌లో అర్జీదారులకు ప్రత్యేక సౌకర్యాలు..**

ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసే అర్జీదారులకు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ప్రత్యేక సౌకర్యాలను కల్పిస్తున్నారు. అర్జీదారులు ఎక్కువగా వచ్చినప్పుడు ఇబ్బందులు లేకుండా కూర్చునేందుకు వీలుగా క్లాత్ పందిళ్లను ఈ సోమవారం నుంచి ఏర్పాటుచేశారు. అర్జీదారులు కూర్చునేందుకు వీలుగా సరిపడ కుర్చీలను ఏర్పాటు చేశారు. గతంలోనే అర్జీదారులకు తాగునీరు, భోజనం వసతి సౌకర్యాలు కల్పిస్తుండగా తాజాగా టెంట్లు కూడా ఏర్పాటుచేయడం పట్ల అర్జీదారులు పిజిఆర్ఎస్ సౌకర్యాల పట్ల తమ సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**ఈ ఆఫీసు ఫైళ్లను నిర్దిష్ట ఫార్మట్‌లో పంపండి :**

జిల్లాలో ప్రభుత్వ కార్యకలాపాలకు సంబంధించి ఈ-ఆఫీసులో పంపుచున్న వివిధ ఫైళ్లను నిర్దిష్ట ఫార్మట్‌లో పంపాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రత్యేక క్రమసంఖ్యను కేటాయించి, ఆ నెంబరు మళ్లీ పునరావృతం కాకుండా ఫైళ్లను పంపాలని సూచించారు.

**సూపర్ జిఎస్‌టి..**
**సూపర్ సేవింగ్స్ పోస్టర్లు ఆవిష్కరణ**

కేంద్ర ప్రభుత్వం విప్లవాత్మకంగా తీసుకొచ్చిన జిఎస్టీ 2.0 ఫలాలు ప్రజలందరికీ అందించాలని కలెక్టర్ హిమాన్షు శుక్ల అన్నారు. సూపర్ జిఎస్‌టి... సూపర్ సేవింగ్స్ అవగాహన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. జిఎస్టీ తగ్గింపు వలన 90శాతం వస్తువులు ధరలు తగ్గి ప్రజలకు అందుబాటులోకి వచ్చినట్లు చెప్పారు. ప్రజల కొనుగోలు శక్తి కూడా పెరుగుతుందన్నారు. జిఎస్టీ 2.0 వలన తగ్గిన ధరల వివరాలను ప్రజలందరికీ తెలిసేలా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని జిఎస్టీ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జిఎస్టీ జాయింట్ కమిషనర్ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చండీ అలంకారంలో ఇరుకళల పరమేశ్వరిదేవి



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** దేవీ శరన్నవరాత్రుల మహోత్సవాలలో భాగంగా నెల్లూరు మూలాపేటలో వెలసిన ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో 8వ రోజు సోమవారం అమ్మవారు చండీ అలంకారంలో భక్తులకు దర్శమిచ్చారు. శ్రీ దేవీ శరన్నవరాత్రులను పురస్కరించుకొని ఉదయం అమ్మవారికి అభిషేకం, చండీయాగం, సాయంత్రం లలితా సహస్రనామ కుంకుమార్చన పూజలు విశేషరీతిలో నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు తీర్ధ ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి వి.గిరికృష్ణ, నూతన ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఒట్టూరు సురేంద్రయాదవ్, కమిటీ సభ్యులు, ప్రధాన అర్చకులు పాల్గొన్నారు.

## కొల్హాపూర్ మహాలక్ష్మీ అమ్మవారికి
# పట్టువస్త్రాల సమర్పణ




(మొదటి పేజీ తరువాయి)

పట్టువస్త్రాలను, సారెను సమర్పించారు. ముందుగా ఆలయానికి చేరుకున్న టీటీడీ బోర్డు సభ్యులకు ఆలయ అధికారులు, సభ్యులు స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకున్న వారు.. టీటీడీ తరఫున తీసుకువచ్చిన పట్టువస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి దంపతులను, ఇతర సభ్యులను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.

## పీఎం ఆవాస్ యోజన పథకాన్ని
# సద్వినియోగం చేసుకోండి



(మొదటి పేజీ తరువాయి)

ఎన్టీఆర్ కాలనీలలో నిర్మాణాలు పూర్తి చేసేందుకు ప్రభుత్వం నుంచి బీసీ వర్గాల వారికి రూ. 50వేలు, ఎస్సీ,ఎస్టీ వర్గాల ప్రజలకు 75 వేల రూపాయల వరకు అదనపు ఆర్థిక సహాయాన్ని అందించి ఇళ్ల నిర్మాణాలకు తోడ్పడుతుందని కమిషనర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో విభాగాల వారీగా అకౌంట్ సెక్షన్ 3, ఆప్కాస్ 2, ఇంజనీరింగ్ 7, హౌసింగ్ సెక్షన్ 23, హెచ్ సెక్షన్ 2, పబ్లిక్ హెల్త్ 2, రెవెన్యూ 4, టౌన్ ప్లానింగ్ 6, మొత్తం 49 వినతులను కమిషనర్ స్వీకరించారు. కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్‌మోహన్ రావు, సిటీ ప్లానర్ హిమబిందు, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కనకాద్రి, మేనేజర్ రాజేశ్వరి, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతన్నలకు అండగా నిలిచేది
# కూటమి ప్రభుత్వమే..



ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. అలాగే కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు రైతు సమాజానికే కాకుండా, ప్రతి గ్రామీణ కుటుంబానికి దీవెనలుగా నిలుస్తాయన్నారు. ఆ పథకాలతో రైతు మాత్రమే కాదు, పల్లె ప్రజలందరి జీవితాలు సుఖసమృద్ధులతో నిండిపోతాయని ఎమ్మెల్యే విశ్వాసం వ్యక్తం చేశారు. రైతు చెమట చుక్క ప్రతి ఒక్కటి ధాన్యపు గింజగా మారుతుందని, ఆ గింజతోనే దేశం జీవిస్తుందని, అలాంటి రైతన్నకు అండగా నిలబడటమే తెలుగుదేశం ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమన్నారు. కార్యక్రమంలో జిల్లా పార్లమెంటరీ ఉపాధ్యక్షులు వంటేరు జయచంద్రారెడ్డి, టీడీపీ మండల అధ్యక్షులు పులుగుంట మధుమోహన్ రెడ్డి, ఉదయగిరి రైతు అధ్యక్షులు పూనూరు భాస్కర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ అప్పలనాయుడు, టీడీపీ యువత అధ్యక్షులు మునగాల తిరుమలరెడ్డి, సొసైటీ డైరెక్టర్లు ముచ్చలా మధుసూదన్‌రెడ్డి, జానీ, నాయకులు పున్నం రోసిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు అనురాధ, డాక్టర్ సాయికుమార్, వెలమూరి వెంకటేశ్వర్లురెడ్డి, అక్కల శ్రీనివాసులురెడ్డి, పచ్చా పెంచుల నాయుడు, ఉన్నం రవి, బీజేపీ చల్లా హనుమా రెడ్డి, వంటేరు రాకేష్, అగ్రికల్చర్ ఏఈ వాణి, అగ్రికల్చర్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కొండాయ రైల్వే గేటు వద్ద బాక్స్ టైపు బ్రిడ్జ్

# సత్వరమే నిర్మించాలి : సీపీఐ, సీపీఎం




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** 20, 21వ డివిజన్ సిపిఐఎం శాఖల ఆద్వర్యంలో 21వ డివిజన్ పరిధిలోని కొండాయ రైల్వే గేటు వద్ద బాక్స్ టైపు బ్రిడ్జ్ సత్వరమే నిర్మించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాకి గ్రీవెన్స్ డే సందర్భంగా స్థానిక ప్రజల నుంచి సేకరించిన సంతకాలతో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నా కార్యక్రమంలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెనకటేశ్వర్లు మాట్లాడుతూ.. వేగంగా విస్తరిస్తున్న ఈ ప్రాంతంలో నిత్యం అనేక అవసరాల నిమిత్తం వందలాది వాహనాలు ఈ గేటు ద్వారా ప్రయాణాలు సాగిస్తున్నారని, ఒక్కొక్కసారి గేటు 15 నిమిషాల నుంచి 30-40 నిమిషాల వరకు గేటు మూసి వేయడం జరుగుతున్నదని, మూడవ రైల్వే లైన్ నిర్మాణం జరిగాక ఈ ఇబ్బందులు పెరిగాయని, తక్షణమే బాక్స్ టైపు బ్రిడ్జ్ నిర్మాణచాలని డిమాండ్ చేశారు. సిపిఐఎం రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్ మాట్లాడుతూ.. అండర్ గ్రౌండ్ బ్రిడ్జ్ నిర్మాణం ప్రభుత్వ ప్రతిపాదన చేసిందని, కానీ అండర్ గ్రౌండ్ బ్రిడ్జ్ నిర్మాణం చేస్తే ఎక్కువ ఖర్చు, స్థానిక ప్రజలకు ఎక్కువ ఇబ్బందులు జరుగుతాయి కావున ఇక్కడ బాక్స్ టైపు బ్రిడ్జ్ నిర్మాణం చేపడితే తక్కువ ఖర్చు, తక్కువ శ్రమతో ఎక్కువ ప్రయోజనం పొందే అవకాశం ఉంటుందని అన్నారు. సిపిఐఎం రూరల్ కమిటి సభ్యులు పోతురాజు శ్రీనివాసులు మాట్లాడుతూ.. ప్రజల ఇబ్బందులు తోలించేందుకు వెంటనే బాక్స్ టైపు బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టాలని, అండర్ గ్రౌండ్ బ్రిడ్జ నిర్మాణనాన్ని స్థానిక ప్రజలకు వ్యతిరేకిస్తున్నారని, దీనిని దృష్టిలో పెట్టుకొని బాక్స్ టైపు బ్రిడ్జ్ నిర్మాణానికి సత్వరమే చర్యలు చేపట్టాలని కోరారు. అంతకు ముందు వనంతోపు సిపిఐఎం పార్టీ ఆఫీసు నుంచి కొండాయ పాలెం గెట్ వరకు ర్యాలీ నిర్వహించి కొండాయ పాలెం గెట్ వద్ద ధర్నా నిర్వహించి, ఉన్నత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్ళి, పరిష్కారించాలని కోరుతూ కొండాయ పాలెం గెట్ మెన్‌కు ప్రజల నుంచి సేకరించిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం రూరల్ కమిటి సభ్యులు బి.నాగేశ్వర రావు, శాఖ కార్యదర్శులు ఎన్.రమణయ్య, సిహచ్ రత్నం, అల్లూరు శ్రీనివాసులు, డి మార్ట్ ఆటో స్టాండ్ అద్యక్ష కార్యదర్శులు మణి, ముని, పార్టీ సభ్యులు, ఆటో యూనియన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# హెూమియోపతి హెూలిస్టిక్ చికిత్స హృదయాన్ని రక్షించే గొప్పవిధానం



**నెల్లురు సిటీ, మేజర్‌న్యూస్ :** ఈరోజుల్లో ఏక్కువ ఆకస్మిక మరణాలు సంభవింప చేసె వాటిల్లో మొదటిస్తానం గుండె వ్యాధులది దీనికి గల కారణం మనం జీవనవిధానాలు, నిర్లక్ష్యం. గుండె వ్యాధులను త్వరగా గుర్తించ లేకపొవడం, దానిమీద ఓత్తిడి పెరిగేల అనుసరిస్తున్న పద్దతులు, గుర్తించిన సరైన చికిత్సా విధానాలను అవలభించక చివరికి ప్రాణాలను కోల్పోతున్నాము. ఇంకా వేరే రకాల వ్యాధులను సరిగా నియంత్రలించలేక పొవడం వలన గుండెపై ఓత్తిడి పెరిగి ఫైలురులోకి వెళ్లి చనిపోవడం జరుగుతుంది. వీటన్నిటికి కూడ ముఖ్యమైన కారణం మనిషి అతని కుటుంబం చరిత్రను క్షుణ్ణంగా తెలుసుకోపోవడం వలన, వైద్యచరిత్రలోనె ఈ విదంగా మనిషి అలవాట్లను, మారిన అవయవాల పని తీరును, ఫామిలి చరిత్రను, మూలకారణాలను తెలుసుకుని రోగము ఉన్న మనిషిని చికిత్స చేసెవిధానాన్ని హెూలిస్టిక్ విధానం అంటారు. ఇది హెూమియోపతి మూలసూత్రం. హెూమియోపతిలో గుండె రోగాలను పూర్తిగా నియంత్రించె మందులెకాదు దానియోక్క పనితనాన్ని పెంచి మనిషిని ఆరోగ్యవంతునిగా ఉంచుతు ప్రస్తుతం అన్నింటికి కారణమైన లైఫ్ స్టైలు వ్యాధులను చాలమటుకు నియంత్రించె అవకాశం ఉందని ప్రపంచ గుండెదినోత్సవం సందర్భంగా హెూమియో వైద్యులు డా వి.కరుణాకర్ తెలిపారు. కాకుంటె గుండె వ్యాధులకు హెూమియోపతి పనిచేస్తుందని చాల మందికి తెలియదు సర్జరి అవసరమైనపుడు తప్ప మిగతా సందర్భాల్లోను, సర్జరీ తరువాత వచ్చే ఎన్నో సమస్యలను తగ్గిస్తుంది చాలమంది కార్డియాలజిస్టులు కూడా కోన్ని రకాల సమస్యలకు హెూమియో మందులను సూచిస్తుండడం శుభపరిణామం. ఈ మంచి ఓరవడి ఇలానె కోనసాగి, హెూమియోపట్ల అవగాహన పెరిగి, రీసర్చ్ జరిగి అందరు వాడేలా అవగాహన కల్పిస్తె కోందరినైన కాపడవచ్చును అందరు అనుకున్న వికసిత్ భారత్ సాద్యానికి ఇంటిగ్రెటడ్ మెడికల్ విధానాలె సరైన విధానం అని అందరు అలా కృషి చెయ్యాలని ఆకాంక్షిస్తు సరైన జీవన విధాలద్వారనె గుండెను పదిలంగా ఉంచుకోవచ్చునని, అపోహలను విడనాడాలని డా కరుణాకర్ తెలిపారు.

# స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్‌తో మహిళలకు మరింత ఆరోగ్యం




**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ఆరోగ్య శిబిరాలతో మహిళలకు మరింత ఆరోగ్య రక్షణ కలుగుతుందని పొదలకూరు సీ.హెచ్.సీ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రసాద్,పీఏసీఎస్ ఛైర్మన్ తలచీరు. మస్తాన్ బాబు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు బొద్దులూరు. మల్లిఖార్జుననాయుడు పేర్కొన్నారు. ప్రధాని నరేంద్రమోదీ 75వ పుట్టినరోజు సందర్భంగా దేశవ్యాప్తంగా మహిళల ఆరోగ్య రక్షణ కోసం సోమవారం సీహెచ్‌సీలో ఆరోగ్య శిబిరంలో మహిళలు, చిన్నారులకు వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. బాలింతలు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని తగ్గించడంతోపాటు, అవగాహనను కార్యక్రమాన్ని నెల రోజులపాటు నిర్వహిస్తున్నారని అన్నారు. మహిళలకు అధిక రక్తపోటు, డయాబెటిస్, క్యాన్సర్ వంటి వ్యాధుల స్క్రీనింగ్‌తోపాటు రక్తహీనత, క్షయ మొదలైన వాటికి వైద్య పరీక్షలు నిర్వహించనున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ, కూటమి నాయకులు ప్రశాంత్, రాచపూటి ధనుంజయరావు, ఓబులేసు, అనీల్ కుమార్, శ్రీనివాసులు, భాస్కర్ రెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు



**కలిగిరి/వింజమూరు, మేజర్‌న్యూస్ :** కలిగిరి పీఏసీఎస్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు కేంద్రంను కలిగిరి సొసైటీ చైర్మన్ కదిరి రంగారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మునుపన్నుడు లేనివిధంగా రైతు పక్షపాతం ప్రభుత్వం అయిన కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సహకారంతో కలిగిరి సొసైటీ పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరిగిందని, దళారీ వ్యవస్థ నుంచి రైతులను రక్షించేందుకు ధాన్యం కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, గోని సంచులు ఖర్చు, కూలీల ఖర్చు, రవాణా ఖర్చు పూర్తిగా భరించి గరిష్టంగా క్వింటాల్‌కి 2389 రూపాయలు మద్దతు ధర ఇవ్వటం జరుగుతుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## సొసైటీ చైర్మన్‌ను సన్మానించిన బీఎస్ రాజు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్‌ను సోమవారం వింజమూరులోని శ్రీ సుబ్రహ్మణ్య నవోదయ సైనిక ఎంసెట్ కోచింగ్ అకాడమీ డైరెక్టర్ బీఎస్ రాజు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయనకు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.

## శ్రీ గురప్ప స్వామికి ప్రత్యేక పూజలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు నడుమూరు నందు వేంచేసియున్న శ్రీ గురప్ప స్వామి అంకాలమ్మ, నాగవరపు అమ్మ దేవతలకు దసరా శరన్నవరాత్రులను పురస్కరించుకొని సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపించారు గురవారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఉదయాన్నే స్వామివారికి అమ్మవార్లకు అభిషేకాలు జరిపించి ప్రత్యేక పూజా కార్యక్రమాలలో జరిపించారు ఉదయాన్నే మహిళా భక్తులు ఆలయానికి చేరి స్వామివారికి కాయ కర్పూరం చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు తీర్థ ప్రసాదములు స్వీకరించి పునీతులయ్యారు.

## సంయుక్త సేవా సంస్థ.. విద్యార్థులకు అన్నదానం



**కావలి, మేజర్‌న్యూస్ :** నెల్లూరులో నివాసం ఉంటున్న సంయుక్త సేవా సంస్థ సభ్యులు కే.శ్రీనివాసరావు, సతీమణి ఎన్సీ లలిత, వారి కుమారుడు సాయి భవన్ జ్ఞాపకార్థంగా సంయుక్త సేవా సంస్థలో చదువుకున్న ఆధ్వర్యంలో చదువుకుంటున్న విద్యార్థులకు అన్నదానం వారి కుటుంబ సభ్యులు తరఫున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త సంస్థ సీనియర్ సభ్యులు ఎంవిఎన్ ప్రసాద్‌రావు వ్యవస్థాపక అధ్యక్షులు సురేంద్ర పాల్గొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సమస్య సభ్యులు ప్రసాదరావు మాట్లాడుతూ.. శాశ్వత సభ్యులు అయిన ఎన్‌సి లలిత అకాల మరణం ఎంతో బాధించిందని తెలిపారు. వారికి వారి కుమారుడు పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని కోరారు. అలాగే నేటి దాత సంయుక్త సమస్య శాశ్వత సభ్యులైన కే.శ్రీనివాసరావుకి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా సేవా సంస్థ కార్యంలో చదువుకుంటున్న విద్యార్థులకు అన్నదానం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఎస్పీ పీజీఆర్‌ఎస్‌కు 78 ఫిర్యాదులు



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సోమవారం ఉమేష్‌చంద్ర కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో జిల్లా వ్యాప్తంగా 78ఫిర్యాదులు అందాయి. రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాస రావు, మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ కెసిహెచ్ రామారావు ఫిర్యాదు దారుల నుంచి వినతులు స్వీకరించి, ఫిర్యాదు దారులతో మాట్లాడారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీక రించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎస్‌బి డీఎస్పీ శ్రీనివాసరావు, లీగల్ అడ్వైజర్ టి.శ్రీనివాస్ రెడ్డి, ఎస్‌బీ-2 సీఐ శ్రీనివాసరెడ్డి, కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వచ్చిన ఫిర్యాదులో కొన్ని..

- వేదాయపాలెం పరిధికి చెందినటువంటి వ్యక్తిని, పొదలకూరుకు చెందిన శ్రీనివాసులు మరియు హైదరాబాదుకు చెందిన రవికుమార్ అనే వ్యక్తులు క్రిప్టో కరెన్సీలో పెట్టుబడి పెడితే అధికంగా డబ్బు సంపాదించవచ్చని ఆశ చూపించి, ఎనిమిది లక్షలు పెట్టుబడి పెట్టించి, ప్రస్తుతం నగదు తిరిగి ఇవ్వకుండా బెదిరిస్తున్నారని, విచారించి న్యాయం చేయాలని కోరారు.
- కలువాయి పరిధికి చెందినటువంటి మహిళను అనంతసాగరం పరిధికి చెందినటువంటి పుట్ట రామ్ నారాయణ రెడ్డి ఏ.రామనారాయణ అనే వ్యక్తి తన కుటుంబ విషయాల్లో జోక్యం చేసుకొని బెదిరింపులకు గురి చేశాడని, సదరు విషయమై కలువాయి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు, దాన్ని మనసులో పెట్టుకుని, అతని అనుచరులచే కాల్స్ చేస్తూ, కేసు వాపస్ చేసుకోవాలని బెదిరిస్తున్నారని విచారించి న్యాయం చేయాలని కోరారు.
- చేజర్ల పరిధికి చెందిన మహిళను అదే ప్రాంతానికి చెందిన దాసరి బాబు అనే వ్యక్తి మోసం చేసిన విషయమై కేసు నమోదు చేసినట్లు, ప్రస్తుతం తన వెంటబడుతూ వేధిస్తూ కేసు వాపస్ తీసుకోవాలని బెదిరిస్తున్నాడని విచారించి న్యాయం చేయాలని కోరారు.
- ఉదయగిరి పరిధికి చెందినటువంటి వ్యక్తి యొక్క పెద్ద కుమార్తె ఫిబ్రవరి నెలలో ఉదయగిరి ఆనకట్టలో పడి చనిపోయినట్లు, ఉదయగిరి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు, తన కుమార్తె మరణంపై అనుమానం ఉందని, లోతుగా దర్యాప్తు చేసి తన కుమార్తె మరణానికి కారణమైన ముద్దాయిలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.
- దర్గామిట్ట పరిధికి చెందినటువంటి వ్యక్తి యొక్క భార్య గత రెండు వారాల క్రితం షాప్ కు వెళ్లి వస్తానని వెళ్లి ఇంటికి తిరిగి రాలేదని ఆచూకీ కనుగొని అప్పగించాలని కోరారు.
- జలదంకి పరిధికి చెందినటువంటి వృద్ధురాలిని తన కుమారుడు ఆస్తి మొత్తాన్ని తీసుకొని ఇంటి నుండి గెంటి వేశారని అదేవిధంగా దర్గామిట్ట పరిధికి చెందిన వృద్ధుని ఆస్తి కోసం తన చిన్న కుమారుడు పెంచలకృష్ణ కొట్టి మానసికంగా శారీరకంగా వేధిస్తున్నాడని విచారించి న్యాయం చేయాలని కోరారు.
- నెల్లూరు రూరల్ పరిధికి చెందినటువంటి మహిళను, తన భర్త తన గురించి తన పిల్లల గురించి పట్టించుకోకుండా పుట్టింటి నుండి అధిక కట్నం తీసుకురావాలని కొట్టి ఇంటి నుండి తరిమేసినట్లు, మానసికంగా శారీరకంగా వేధిస్తున్నట్లు అదేవిధంగా బాలాజీ నగర్ పరిధికి చెందిన మహిళకు ఆరు నెలల క్రితమే దినేష్ వ్యక్తితో వివాహం అయినట్లు, తన భర్త అత్తింటివారు వరకట్నం కోసం, బంగారం కోసం వేధిస్తున్నారని, అంతేకాకుండా విడాకులు ఇవ్వాలని అత్తింటి వారితో కలిసి వేధిస్తున్నట్లు, విచారించి కౌన్సిలింగ్ నిర్వహించి కుటుంబాన్ని చక్కదిద్దాలని కోరారు.

# పలువురిని పరామర్శించిన కావలి ఎమ్మెల్యే కావ్య



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం కడనూతల గ్రామానికి చెందిన దాసరి వెంకయ్య ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి సోమవారం వారి నివాసానికి చేరుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కడనూతల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, టీడీపీ నాయకులు చల్లా నారాయణ అనారోగ్యం బారిన పడి వైద్యం తీసుకుంటూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి సోమవారం వారి నివాసానికి చేరుకొని నారాయణను పరామర్శించారు. వైద్యుల సూచనలు పాటించి త్వరగా కోలుకోవాలని కోరారు. కడనూతల గ్రామానికి చెందిన టీడీపీ కుటుంబ సభ్యుడు శెట్టిపల్లి రాజశేఖర్ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి సోమవారం వారి నివాసానికి చేరుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బోగోలు యాదవపాలెంకు చెందిన టీడీపీ నాయకులు, బోగోలు చెరువు సాగునీటి సంగం అధ్యక్షులు మద్దిబోయిన వెంకటేశ్వర్లు అనారోగ్యం బారిన పడి వైద్యం తీసుకుంటూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు.. విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి సోమవారం వారి నివాసానికి చేరుకొని వెంకటేశ్వర్లు ను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సూచనలు పాటించి త్వరగా కోలుకోవాలని కోరారు. బోగోలు మండలం నాగులవరం గ్రామానికి చెందిన కాంద్ర రత్నమ్మ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి సోమవారం వారి నివాసానికి చేరుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నాగులవరం గ్రామానికి చెందిన మాలేపాటి శ్రీహరి నాయుడు ఆరోగ్యం సరిగా లేక హాస్పిటల్ నందు చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు సూచనలు పాటించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. నాగులవరం గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకురాలు మాధవి పాము కాటుకు గురై హాస్పిటల్ నందు చికిత్స పొంది ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి సోమవారం వారి నివాసానికి వెళ్లి ఆమెను పరామర్శించారు. జరిగిన సంఘటనను అడిగి తెలుసుకున్నారు. జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న బోగోలు మండలం కొండ బిట్రగుంట గ్రామానికి చెందిన టీడీపీ కుటుంబ సభ్యురాలు ఎన్నాబత్తిన రమాదేవిని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి సోమవారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సూచనలు పాటించి త్వరగా కోలుకోవాలని తెలిపారు.

## బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే కావ్య

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి రూరల్ మండలంలో గౌరవం గ్రామానికి చెందిన తిప్పారెడ్డి సుబ్బారెడ్డి ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకొని సోమవారం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి వారి నివాసానికి చేరుకొని కుటుంబాలు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే గౌరవ గ్రామాలు చెందిన ఏ.వెంకటరామిరెడ్డి మృతి చెందారు. వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## సబ్ జైలులో న్యాయ విజ్ఞాన సదస్సు




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్థానిక సబ్‌జైల్ ఆవరణలో మండల న్యాయ సేవాధికారిక సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమం ముఖ్యఅతిథిగా సీనియర్ జడ్జి ఏ.గీతావాణి హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ జీవితం లో తప్పులు, పొరపాట్లు చేస్తారని, ఇక్కడికి వచ్చిన ప్రతి వారు తమ తప్పు తెలుసుకొని బయటకు వెళ్లి మంచి ప్రవర్తన కలిగి జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని గౌరవంగా జీవించాలని తెలిపారు. అలాగే చెడు వ్యసనా లకు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని తెలిపారు. అనంతరం అక్కడ ఖైదీలకు అందిస్తున్న ఆహార పదార్థాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జైలు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కులపై అవగాహన



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని జీ.చెర్లోపల్లి గ్రామ ఎస్సీ కాలనీలో సివిల్స్ రైట్స్ డే కార్యక్రమంలో భాగంగా సోమవారం తహసీ ల్దారు ఎల్.రామ్మోహన్ మండల స్థాయి అధికారులతో కలిసి పౌర హక్కు లపై కాలనీ వాసులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో కుల, తమ, వర్గ తారతమ్యాలు లేకుండా భారతదేశ ప్రభుత్వం అందరికీ సమాన హక్కులు కల్పించిందన్నారు. పౌర హక్కులపై ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండి వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని, పిల్లలను బాగా చదివించాలన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు పలు సమస్యలు అధికారుల దృష్టికి తీసుకురావడంతో వాటిని ప ష్కరించేందుకు చర్యలు చేపడతామని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బీ.శ్రీనివాసులు, ఎస్ఐకర్నాటి ఇంద్రసేనారెడ్డి, ఎంఈవో శ్రీని వాసులు, ఏఎస్‌డబ్ల్యూ రమణారెడ్డి, ఏఈలు శ్రీనివాసరాజు, జగన్నాథం, జిల్లా ఎస్సీ, ఎస్టీ మానటరింగ్ సభ్యులు రఘు, సుదర్శన్, పంచాయతీ, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీచాముండేశ్వరి అమ్మవారికి హెూమం, అభిషేకం



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** ఇందుకూరుపేట మండలం, గంగపట్నం గ్రామంలో ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ చాముండేశ్వరి అమ్మవారి దేవస్థానం వద్ద, 8వ రోజు శ్రీ గాయత్రీ దేవి అలంకరణలో భక్తులకు శ్రీ చాముండేశ్వరి అమ్మవారు దర్శనమిచ్చారు. తొలుత ఉదయాన్నే పూలాంగి సేవ ఉభయకర్తలుగా జోరోపల్లి ఫణింద్ర రెడ్డి, దివ్య దంపతులు నిర్వహించారు. ఆ తరువాత, అభిషేక కార్యక్రమం కేతిరెడ్డి అవినాష్‌రెడ్డి, మల్లీశ్వరి దంపతులు నిర్వహించారు. సాయంకాలం అమ్మవారి పల్లకి సేవ కార్యక్రమం ఉభయకర్తలుగా కేతిరెడ్డి అమర్నాథ్ రెడ్డి, సంధ్యా దంపతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం నూతన ధర్మకర్త మండలి గుండాల కృష్ణారెడ్డి, కేతిరెడ్డి నారాయణరెడ్డి, జనార్ధన్ గౌడ్, మాధవరెడ్డి, ఇందుకూరుపేట మండల ప్రధాన కార్యదర్శి బొద్దుకూరు సుధీర్, అలాగే అమ్మవారి భక్తులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోనే సొసైటీ కార్యాలయంలో సోమవారం సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ సొసైటీ సీఈవో మేకల రమణయ్యతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చ నాయుడు ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామన్నారు రైతుకు రాబడి పెరిగే దిశగా రైతు కష్టాలను తగ్గించే విధంగా తెలుగుదేశం ప్రభుత్వం ఒక అడుగు ముందుకు వేస్తుందని ఆయన తెలిపారు ముఖ్యంగా ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ రైతన్నకు అండదండగా నిలిచి ప్రతి రైతు గౌరవప్రదంగా జీవించేందుకు అనేక రకాల సేవలందిస్తున్నారన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతు జీవన ప్రమాణాలు మెరుగుపడే విధంగా రైతుబిడ్డల భవిష్యత్తు బలపడే విధంగా కృషి చేస్తుందన్నారు కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు రైతు సమాజానికే కాకుండా ప్రతి గ్రామీణ కుటుంబానికి అండగా నిలుస్తుంది అన్నారు అదే విధంగా రైతు పండించిన ధాన్యాన్ని గిట్టుబాటు ధరకు అమ్ముకునే విధంగా ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాలు సహాయపడతాయన్నారు. పుట్టి ధాన్యం 20వేల 136 రూపాయలుగా ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించిందని ఆ విధంగా రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సద్వినియోగం పరుచుకోవాలని తెలిపారు. అంతేకాకుండా రైతుకు అవసరమైన గోని సంచులు లేబర్ ఖర్చులు రవాణా ఖర్చులు కూడా ప్రభుత్వ భరిస్తుందన్నారు ఒకవేళ రైతు స్వతహాగా ఖర్చు చేసిన ఆ నగదును ఆ రైతు యొక్క ఖాతాకు జమ చేయబడుతుందని తెలియజేశారు. కాబట్టి నాణ్యతాపరంగా ఉండే విధంగా చర్యలు తీసుకుని తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తేవాలన్నారు. కావున రైతులు ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకుని తమ యొక్క ఆదాయాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు కోడూరు నాగిరెడ్డి నాని శ్రీనివాసులు నాయుడు నాయకులు మద్దూరు రాజగోపాల్‌రెడ్డి మంచాల శ్రీనివాస నాయుడు రైతులు ఎం.వెంకటేశ్వర్లు యాదవ్ గురిజాల వాసు నాయుడు దిద్దుగుంట శ్రీనివాసులు రెడ్డి మాధవ కార్యాలయ సిబ్బంది శ్రీనివాసులు రెడ్డి రాధిక తదితరులు ఉన్నారు.

**ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ల ద్వారా ఇవ్వకపోయినా..**

# కోట్లు రుణాలు రద్దు చేయడం అన్యాయం : ఎస్.మల్లి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో దళిత సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో సోమవారం ఎస్సీ ఎస్టీల కార్పొరేషన్ ద్వారా వారికి రుణాలు ఇవ్వక పోయినప్పటికీ మాజీ ఎంపీటీ సుబ్బ రామిరెడ్డికి సుమారు 5వేల కోట్ల రుణాలను రద్దు చేయడం అన్యాయమని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి. సోమవారం ఆర్డిఓ కార్యాలయం వద్ద నిరసన తెలియజేసి ఆర్డిఓకి వినతిపత్రాన్ని అందించారు. అనంతరం మాట్లాడుతూ.. బడా పారిశ్రామికవేత్తలు రాజకీయ నాయకులు బ్యాంకు నుండి వేల కోట్ల రూపాయల రుణాలు తీసుకోగా బ్యాంకులకు రుణాలు చెల్లించలేదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వంకి సంబంధించిన రుణాలు రద్దు చేశారని తెలిపారు. వేలకోట్ల రూపాయలు రద్దు చేయడానికి సమర్థిస్తున్నాయని తెలిపారు. ఈ విధంగా వేలకోట్ల రూపాయలు రద్దు చేస్తూ రాజ్యాంగ బద్దంగా ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ ఇచ్చిన నగదును కూడా రద్దు చేసేందుకు సిద్ధమవు తున్నారని తెలిపారు. ఈ విధంగా వేలకోట్ల రూపాయలు రద్దు చేస్తూ రాజ్యాంగబద్ధంగా ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ ఇచ్చిన నగదును కూడా రద్దు చేసేందుకు సిద్ధమవు తున్నారని ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్ ఒక్కొక్కరికి రెండు లక్షల లెక్కన ఏవో వచ్చింది తెలిపారు. దాని ద్వారా లక్ష మందికి ఉపాయం జరుగుతుందని ఈ విధంగా ఒక వ్యక్తికి 5వేల కోట్ల రద్దుచేసి ఈ ఫిబ్రవరి మేలు చేస్తున్నారని తెలిపారు. ఎస్బిఐ సర్వీస్ టాక్స్‌ల ద్వారా వేల కోట్ల రూపాయలు ప్రజల దగ్గర పిండి వారికి ఇస్తున్నారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్లకు ఒక పైసా కూడా ఇవ్వడం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జరుగుమల్లి విజయ రత్నం, నరసింహారావు, భాస్కర్, లక్ష్మీనరసు జెడ్డా వాసు, తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడాన్ని**

# ప్రభుత్వం విరమించుకోవాలి : సి.శారద



**కావలి, మేజర్‌న్యూస్ :** వైద్యం, సంక్షేమం, ప్రజలకు అందించాల్సిన పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే, సంక్షేమం ఉచిత పథకాలు పార్టీలను గెలిపించే ఒక వ్యూహం మాత్రమే, కానీ నిజమైన ప్రజా సంక్షేమం అంటే నిపుణులతో కూడిన విద్య,వైద్యం,ఉపాధి ప్రజలకు అందరికీ అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ ధ్యేయంగా ఉండాలే కానీ ప్రజలకు ఉపయోగపడే వాటిని ప్రభుత్వం వాటిని నిలబెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వానిది అని కావలి సామాజిక మహిళా కార్యకర్త సి.శారద ఒక ప్రకటనలో తెలిపారు. సి.శారద మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలలను ప్రభుత్వ రంగంలో ఏర్పాటు చేసి 17వైద్య కళాశాలలో నిర్మాణానికి కేంద్రం నిధులు మంజూరు చేసింది. పీపీపీ ప్రైవేట్ పరం చేయడం కాదని ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజల కళ్ళు కప్పి చెవులు మూసే ప్రయత్నం చేయడం దుర్మార్గమైన చర్యని తెలిపారు. 10వైద్య కళాశాలను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకు వ్యూహం పన్నుతున్నారని తెలిపారు. మార్కాపురం, మదనపల్లె, పులివెందుల, ఆదోని, వైద్య కళాశాలను పిపిపి పద్ధతిలో ప్రైవేట్ సంస్థలకు ఇవ్వడానికి టెండర్ ను ప్రకటించింది. ఈ విధానం ఎంత ప్రమాదకరమైందో తెలిసి తెలిసి ప్రభుత్వం ఈ చీరలు తీసుకోవడం అత్యంత దారుణమని ఆమె తెలిపారు. 30శాతం బెడ్లను కమర్షియల్‌గా 70శాతం ఆరోగ్యశ్రీ పరిధిలోకి వచ్చే వారికి మాత్రమే ప్రభుత్వం కేటాయించింది. మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తయిన తర్వాత 80శాతం పడకలు పేషెంట్స్‌తో నిండేదాకా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ప్రైవేట్ సంస్థలకు ఇస్తూ ప్రభుత్వం ప్రవేట్ సమస్యల మధ్య ఒప్పందాన్ని కుదుర్చుకోవడం పేద ప్రజలకు తీవ్ర నష్టం కలిగించే ప్రక్రియ అని, ఈ వైద్యశాలలను ప్రవేట్ పరం చేస్తే ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, పీపీపీ పద్ధతిలో ప్రైవేట్టైజేషన్ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. కాబట్టి ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోకపోతే రాబోయే రోజుల్లో ప్రజలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, ఉద్యమాలు చేసేందుకు కూడా వెనుకాడరని ఆమె తెలిపారు.

# మా గ్రామ సమస్యలను తీర్చండి సారూ..

**జిల్లా పాలనాధికారికి విజ్ఞప్తి**



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు పంచాయతీ పరిధిలోని లెక్కల వారి పాలెం సాతాను వారి పాలెం గ్రామ సమస్యలను తీర్చాలని ఆ గ్రామానికి చెందిన వెంకటేష్ గౌడ్ సోమవారం స్పందన కార్యక్రమంలో జిల్లా పాలనాధికారిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నడికుడి శ్రీకాళహస్తి రైల్వే భూసేకరణలో భూమి కోల్పోయినరైతులకు పరిహారం వెంటనే అందించాలని కోరినట్లు సానుకూలంగా స్పందించి త్వరలో రైతులకు పరిహారం అందించటం జరుగుతుందని హామీ ఇచ్చారన్నారు. అదేవిధంగా వింజమూరు మండలం, లెక్కలవారిపాలెం, సాతానివరిపాలెం గ్రామాలలోని వ్యవసాయ భూములపైన, పంట పొలాలపైన, కూరగాయల, పండ్ల తోటలు, అరటి, జామ, మామిడి, అదేవిధంగా మొక్కజొన్న, సజ్జ వంటి తోటలపైన, చిన్న పిల్లలు, వృద్ధులు పైన దాడి చేస్తున్న కోతుల సమస్యను కూడా పరిస్కారం చేయమని వింజమూరు ఎంపీడీఓని ఆదేశించినట్లు తెలిపారు.

# ఘనంగా దీన్ దయాల్ పండిట్ జయంతి



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా.. సేవా పక్వాడలో భాగంగా పర్యావరణ పరిరక్షణ కోసం అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమాలను మూలాపేట మండలంలో బీజేపీ కార్యకర్తలు నిర్వహించారు. స్థానిక నాయకులు కందుకూరు శివకుమార్, ఏవి సుబ్బయ్య చిత్తాపూర్ పద్మావతి, జె సంధ్య, కళ్ళు సరస్వతి, అల్లూరు నాగేంద్ర సింగ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మిడతల రమేష్, నరాల సుబ్బారెడ్డి, బుధవారపు బాలాజీ మరో 20 మంది పాల్గొన్నారు.

# అంగన్వాడి వర్కర్లకు నియామక పత్రాలు అందజేత



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గంలో అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్స్ పోస్టులకు ఇటీవల ఇంటర్వ్యూలు నిర్వహించారు. అర్హులైన సుమారు 30మందిని అంగన్వాడి వర్కర్లు హెర్ఫల్‌గా నియమించారు. సోమవారం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, సిడిపిఓ సౌజన్యతో కలిసి ఈ నియామక పత్రాలను కావలి ముసునూరులో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అర్హులకు అందించడం జరిగింది. విధుల్లో చేరుతున్న అంగన్వాడి ఆయాలు కార్యకర్తలు పిల్లల పట్ల కష్టంతో కాకుండా ఇష్టంతో విధులు నిర్వహించి వారి ఆలనా, పాలన చూసుకొని మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని తెలిపారు. చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పించే విధంగా వారు ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అంగన్వాడీ ఆయాలు, హెల్పర్లు పాల్గొన్నారు.

# వీధివ్యాపారులకు ఆర్థిక ఆసరా ప్రభుత్వాల లక్ష్యం

- సద్వినియోగం చేసుకోవాలి జనం
- లోక్‌కళ్యాణ్‌మేళాలో యంత్రాంగం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వీధివ్యాపారులను ఆర్థికంగా ఆదుకోవాలని, వారికి ఆర్థికచేయూత ఇవ్వాలని, వారి జీవనోపాధికి ఆసరాగా ఉండాలన్న లక్ష్యంగా బ్యాంకులనుండి రుణాసాయమందించేలా సరికొత్త కార్యక్రమం రూపొందించిందని ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ పేర్కొన్నారు. సోమవారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలమేరకు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పట్టణపేదరికనిర్మూలనాసంస్థ(మెప్మా) ఆధ్వర్యంలో లోక్‌కళ్యాణ్‌మేళా కార్యక్రమాన్ని మున్సిపల్ కమీషనర్ సి.గంగాప్రసాద్ ప్రారంభించగా చైర్‌పర్సన్ అధ్యక్షత వహించారు. వీధివ్యాపారులు, అన్నిబ్యాంకుల ప్రతినిధులు, మెప్మా, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం నాయకులు, స్వచ్ఛందసంస్థ ప్రతినిధి తదితరులు పాల్గొన్న ఈ సదస్సులో వీధివ్యాపారులనుండి రుణాలకు దరఖాస్తులను స్వీకరించారు. గతంలో దరఖాస్తులు చేసి రుణాలివ్వక పెండింగ్‌లో ఉన్నవారి గురించి సంబంధిత బ్యాంకర్లతో చర్చించారు. ఈసందర్భంగా కమీషనర్ గంగాప్రసాద్ మాట్లాడుతూ.. వీదివ్యాపారులు తమ వ్యాపారాలకోసం ప్రవేటు వ్యక్తులవద్ద అధికవడ్డాలకు రుణాలు తీసుకునే ఇబ్బంది లేకుండేలా ప్రభుత్వం బ్యాంకులనుండి విరివిగా రుణసౌకర్యం కల్పించేలా నిర్ణయించారని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి ప్రసంగిస్తూ గతంలో తెలుగుదేశం అధికారంలో ఉన్నసమయంలో వీధివ్యాపారులకు రుణసౌకర్యం కల్పించే పథకం అమలు చేసిందని, మళ్ళీ ఇప్పుడు పునరుద్ధరించారన్నారు. కూటమి ప్రభుత్వం వీధివ్యాపారుల సౌలభ్యం కోసం స్వల్పరుణాలను విరివిగా ఇచ్చేలా నిర్ణయించారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సూచనలతో ఈ కార్యక్రమాన్ని అమలుకు అధికారులు సమాయత్తమయ్యారన్నారు. ఒక్కో వ్యాపారికి తొలుత 15వేలరూపాయలు రుణంగా అందిస్తారని, ఆమొత్తాన్ని ఏడాదికి చెల్లిస్తే అనంతరం 25వేలరూపాయల రుణం, ఆమొత్తం చెల్లించాక 50వేలరూపాయల రుణం అభిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని వీధివ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలని, తమ వ్యాపారాలను వృద్ధి చేసుకోవాలని, తద్వారా జీవనోపాధిని పెంపొందించుకోవాలని చంద్రారెడ్డి కోరారు. స్థానిక లేబర్ ఆఫీసర్ రమేష్‌నాయుడు ప్రసంగిస్తూ వీధివ్యాపారులు అసంఘటిత కార్మికులుగా గుర్తిస్తామని, వారికి తమ శాఖపరంగా కేంద్రప్రభుత్వ పథకాలున్నాయని, ప్రమాదభీమా, పెన్షన్‌పథకం, తదితరాల గురించి ఆయన వివరించారు. అర్హులైన వారు తమ కార్యాలయంలో సంప్రతిస్తే దరఖాస్తులు స్వీకరించి రిజిస్ట్రేషన్ చేస్తామని, గుర్తింపు కార్డులు అందజేస్తామని, ఆయా పథకాలకు దరఖాస్తులు చేయించుకుంటామని రమేష్‌నాయుడు పేర్కొన్నారు. ఈ అవకాశాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మున్సిపల్ వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్ ప్రసంగిస్తూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వీధివ్యాపారుల సౌలభ్యం కోసం రుణాలిచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈపథకాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని, పేదరికం నుండి పైకి వచ్చేందుకు యత్నించాలని సర్దార్ కోరారు. మెప్మా సిఎంఎం హర్షిత, సివో జి.మాధవిలు రుణాలు పొందే విధానాలు, తిరిగి చెల్లించే పద్ధతులు గురించి వివరించారు. తెలుగుదేశం నాయకులు దావా పెంచలరావు,చంద్రా వెంకటసుబ్బా నాయుడులు ప్రసంగిస్తూ చిరువ్యాపారులు ప్రవేటు వడ్డీవ్యాపారుల కబంధహస్తాల్లో చిక్కుకొని ఇబ్బంది పడకుండేలా ప్రభుత్వం బ్యాంకుల నుండి రుణసౌకర్యం కల్పిస్తుందని, ఆరుణాలను వాయిదాలుగా క్రమం తప్పకుండా చెల్లిస్తే మళ్ళీ అధికమొత్తంలో రుణాలు పొందగలరని, ఈఅవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మున్సిపల్ కౌన్సిలర్ గౌస్‌బాషా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వీధివ్యాపారులు, చిరువ్యాపారులను ఆదుకునేలా బ్యాంకుల నుండి రుణాలు పొందే అవకాశం కల్పించిందన్నారు. అయితే బ్యాంకుల్లో ఫలానా రికార్డులు కావాలి, సర్టిఫికేట్లు కావాలి, జామీన్లు ఉండాలి అనే ఆంక్షలతో రోజులతరబడి త్రిప్పుకొనకుండే ప్రభుత్వ లక్ష్యం మేరకు మానవతాధృక్పథంతో వ్యహరించాలని, సకాలంలో రుణాలు అందించాలని కోరారు. ఈసందర్భంగా స్థానిక ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత ఆధ్వర్యంలో పౌష్టికాహార ప్రదర్శన ఏర్పాటు చేయగా అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పరిశీలించారు. పలువురికి సిడిపివో సునీలత, ప్రజాప్రతినిధులు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. అర్బన్ పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ షేక్ అస్మా ఆధ్వర్యంలో సిబ్బంది ఉచితవైద్య శిబిరం ఏర్పాటు చేసి అవసరమైన వారికి మందులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత, కౌన్సిలర్ దగ్గుమాటి శివకోటారెడ్డి, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి వాగాల శ్రీహరి, తెలుగుదేశం పట్టణ ప్రధాన కార్యదర్శి తోడేటి వెంకటయ్య, టిడిపి నాయకులు కొప్పోలు చిన్నపురెడ్డి, నలిశెట్టి శ్రీనయ్య, కిరణ్, కాపా వెంకటసుబ్బయ్య, పలువురు వీధివ్యాపారులు, మెప్మా, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులకు అనుకుంలంగా నిర్వహించాలి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులకు ప్రయోజనంగా ఉండేలా నిర్వహించాలని ఏపీ రైతుసంఘ ప్రధాన కార్యదర్శి లక్కు కృష్ణప్రసాద్ కోరారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జరిపిన పోరాటాల ఫలితంగా ఎట్టకేలకు నెల్లూరు జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు విషయంలో ప్రభుత్వం చెబుతున్న అంశాలను పరిగణలోకి తీసుకుంటే ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ఏమాత్రం అవకాశం లేకుండా కేంద్రాలను మాత్రం ఏర్పాటు చేసినట్లు ఉందన్నారు. రైతులకు గోనెసంచులను ఇవ్వకుండా వాటికి బదులుగా నాలుగు రూపాయల పైచిలుకు సొమ్మును ఇస్తామని ప్రకటించారని. కూలీల ఏర్పాటు కూడా లేదని. తేమ శాతం 17కు మించకుండా ఉండాలని నిర్ణయించారన్నారు. ఈ నియమాల ప్రకారం ఎడగారు పంట కాలం వేసవికాలం కాదు పైగా అల్పపీడనాలతో వాతావరణం పూర్తిగా తేమ నిండి ఉందని, ధాన్యాన్ని ఆరబోసేందుకు పరిస్థితులు అనుకూలంగా లేవని. రైతు సంఘాల పోరాట ఫలితంగా ఏర్పాటు చేయడమే తప్ప రైతుకు సహాయపడేందుకు ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదని విషయం అర్థం అవుతున్నదని ఆయన పేర్కొన్నారు. గత రబీ సీజన్‌లో ప్రభుత్వమే గోనెసంచులను ఏర్పాటు చేసి దాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకు వచ్చిన ధాన్యాన్ని తేమశాతం లెక్కించి 17కు మించిన ప్రతి ఒక్క శాతం తేమకు క్వింటాలుకు ఒక కిలో ధాన్యాన్ని అదనంగా ఇవ్వమని చెప్పిందన్నారు. ఆ విధంగా రైతుకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించి ధాన్యం కొనుగోలు చేసిందన్నారు. అటువంటి అనుకూల పరిస్థితులలోనే రైతులు పండించిన ధాన్యంలో 20 శాతానికి మించి ధాన్యాన్ని కొనుగోలు చేయలేదని. ప్రస్తుతం ఇన్ని ఆంక్షలు విధించి 60శాతం పైగా వరి కోతలు పూర్తయిన సందర్భంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అనేక ఆంక్షలు నిబంధనలతో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం వ్యవసాయరంగం పట్ల ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి అర్థమవుతున్నదన్నారు. గత సీజన్‌లో మాదిరిగా తేమ శాతానికి క్వింటాల్‌కు ఒక కిలో తీసుకునే విధంగా గోనెసంచులను ప్రభుత్వమే ఏర్పాటు చేసే విధంగా జిల్లా అధికారులు నిర్ణయం తీసుకొని మిగిలిన ధాన్యాన్ని కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కోరుతున్నదన్నారు. ఆత్మకూరు మండలం, పట్టణంలోనూ కరటంపాడు మహిమలూరు గ్రామాలలోనూ మూడు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం తెలియజేసిందని. ఆత్మకూరు చెరువు కింద సుమారు 1500 నుంచి 2000 ఎకరాల వరి పంటను వేసినట్లు తెలుస్తుందని, ఈ క్రాప్ నమోదు మాత్రం 900 ఎకరాలకు జరిగినట్లు మిగతా విస్తీర్ణానికి ఈక్రాప్ నమోదు చేయవలసి ఉందని, అననుకూల వాతావరణంలో కష్టపడి ఎరువులు అందక పోరాటం చేసి పండించిన ధాన్యాన్ని సులభంగా విక్రయించేందుకు అనువైన పరిస్థితులు ఏర్పరచాలని రైతులకు అండగా నిలబడాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నదని ఆత్మకూరు, అనంతసాగరం, చేజర్ల, మర్రిపాడు తదితర ప్రాంతాలలో కోతలకు మరికొంత సమయం ఉన్నదని ఈ లోపల గోనెసంచులను ఏర్పాటు చేసి రైతుల వద్ద నుంచి సులభతరంగా ధాన్యాన్ని కొనుగోలు చేసి దళారులు పుట్టి ఒకటికి పదిహేను వేల రూపాయల వంతున కొనుగోలు చేస్తున్న పరిస్థితులు ఉన్నాయని ఈ దోపిడీ నుంచి రైతులను ఆదుకోవాలని ఆత్మకూరు మండల ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కృష్ణమోహన్ కృష్ణ ప్రసాద్‌లు కోరారు.

## విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం విజయవంతం



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పొదలకూరు పట్టణంలో గాంధీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పొదలకూరు ఆర్యవైశ్య సంఘం నేతలు కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆర్యవైశ్య నేతలు గుర్రం మీరా మధు, ఆకులూరి విజయకుమార్, పొట్టి సుధాకర్, రాచపూటి ధనుంజయ రావు, రాజా సురేంద్ర మాట్లాడుతూ.. విగ్రహ దాత అయిన లైన్స్ క్లబ్ వారికి, ఆకులూరు మధుకి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అలాగే కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ఆర్యవైశ్య సోదరులకు, టిడిపి నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య నాయకులు కామేశ్వరరావు, కె.శ్రీనివాసులు, మణిస్వామి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## మొండి బకాయిలపై దృష్టిసారించండి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని కొట్టాలపల్లి సహకార సొసైటీ ద్వారా రుణాలు పొంది సక్రమంగా చెల్లించని మొండిబకాయిదారులపై ప్రత్యేక దృష్టిసారించి రికవరీకి వంద శాతం సాధించాలని సొసైటీ చైర్మన్ గడ్డం వెంకటసామయ్య పేర్కొన్నారు. సోమవారం స్థానిక కార్యాలయంలో పర్సన్ ఇన్‌చార్జ్ శ్రీనివాసులరెడ్డి అధ్యక్షతన సర్వజన మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో చెల్లిస్తే మరొకరికి రుణం సౌకర్యం కలగడంతోపాటు సొసైటీ అభివృద్ధి చెందుతుందన్నారు. సొసైటీ పరిధిలో ఉన్న మొండి బకాయిదారులు త్వరితగతిన రుణ బకాయిలు చెల్లించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ రాజశేఖర్, సొసైటీ డైరెక్టర్లు నల్లిపోగు రాజా, బొజ్జా నరసింహారావు, సీఈవో రేకలగుంట పోలయ్య, రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న పౌష్టికాహార శిబిరం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో మున్సిపల్ కార్యాలయం వద్ద సోమవారం లోక్ కళ్యాణ్‌మేళా కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహారశిబిరం అందరికీ విశేషంగా ఆకట్టుకుంది. వివిద రకాల పౌష్టికాహారాలతో ప్రదర్శనా శిబిరాన్ని ఏర్పాటుచేయగా ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పరిశీలించారు. ఈప్రదర్శన పలువురికి అవగాహన కల్పించేందుకు దోహదపడుతుందని వారు అభిప్రాయపడ్డారు. ఈసందర్భంగా పలువురికి పౌష్టికాహారాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పంపిణీ చేశారు. పౌష్టికాహారం గురించి సిడిపివో సునీలత వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్, సిడిపివో పి.సునీలత, మెప్మా సిఎంఎం హర్షిత, సివో జి.మాధవి, కౌన్సిలర్ గౌస్‌బాషా, అంగన్‌వాడీ కార్యకర్తలు పి.రాధ, ఆర్.సుప్రజ, నాయకులు వెంకటసుబ్బానాయుడు, నలిశెట్టి శ్రీనయ్య, పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసరస్వతీదేవిగా జ్వాలాముఖి అమ్మవారు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ఉత్తర బలిజవీధిలో వెలసియున్న శ్రీశ్రీశ్రీ జ్వాలాముఖి అమ్మవారి ఆలయంలో సోమవారం శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. 8వ రోజు సోమవారం ఉదయం 6గంటలకే మంగళవాయిద్యాలతో తోరబంధన, గణపతిపూజా, పుణ్యాహవచనం, అఖండ దీపారాధన, జ్వాలా ముఖి అమ్మవారి మంగళస్నానం, విశేష అభిషేకం కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం శ్రీదేవి ఖడ్గమాల విశేషపూజలు, మహిళలతో పూజలు, కుంకుమార్చన నిర్వహిం చారు. సాయంత్రం అమ్మవారిని శ్రీ సరస్వతీదేవి అలంకారంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉభయకర్తలుగా కొలగాని పెంచలయ్య,రాజేశ్వరి (కావలి)లు వ్యవహరించారు. ఉభయకర్తల ఇంటివద్ద నుండి భాజాభజంత్రీలు, బాణాసంచాలతో ఊరేగింపుగా ఉభయాన్ని ఆలయానికి చేర్చారు. ఆలయ ప్రధానఅర్చకులు పి.శివకుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమాలను ఆలయ కమిటీ ప్రతినిధుల ఆధ్వర్యంలో నిర్వహించగా భక్తులు అధికంగా పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

జీఎస్టీ 2.0 వైద్య పర ప్రయోజనాలపై

# ప్రజలకు అవగాహన కల్పించాలి : డీఎం అండ్ హెచ్ఓ

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ 2.0 సంస్కరణల కారణంగా వైద్య చికిత్సలు పొందుటకు నిత్యం ప్రజలు ఉపయోగించే మందులు, వైద్య పరికరాలు, అత్యవసర మందులు అందుబాటుధరలో ఉండటానికి 12శాతం నుండి 5శాతంకు తగ్గించారని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి వి.సుజాత తెలిపారు. సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. కొన్నిటిపై పూర్తిగా తొలగించడం వల్ల ప్రజలకు వైద్య ఖర్చులు తగ్గ నున్నవని ముఖ్యంగా చిన్నారుల శిశువులకు ఉపయోగించే నాఫ్కిన్లు లైనర్లు, ఫీడింగ్ బాటిల్స్‌పై, వ్యక్తిగత ఆరోగ్య బీమా అంశాలపై కూడా జీఎస్టీ పూర్తిగా మినహాయింపు ఇచ్చారని, అలాగే క్యాన్సర్ కారకమైన పొగాకు ఉత్పత్తులకు ప్రస్తుతం ఉన్న జీఎస్టీ 28శాతం నుంచి 40శాతంకు పెంచారని దీనితో పొగాకు వినియోగం తగ్గుతుందని తద్వారా క్యాన్సర్ వచ్చే ప్రమాదం తగ్గుతుందని తెలిపారు. జీఎస్టీ తగ్గించడం వల్ల ఆరోగ్యమెరుగు కోసం సులువుగా చికిత్సలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. వైద్యశాఖ అధికారులు, సిబ్బంది, డాక్టర్స్, సూపర్వైజరీ సిబ్బంది, ఏఎన్ఎం ఆశ కార్యకర్తలు గ్రామీణ ప్రాంతాల్లో పర్యటించి జీఎస్టి 2.0 సంస్కరణల అమలు వల్ల వైద్యరంగానికి సంబంధించిన ఆర్థిక పరమైన ప్రయోజనాలను ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.



# జ్వాలాముఖి ఆలయానికి లక్షరూపాయల విరాళం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని ఉత్తరబలిజవీధిలో వెలసియున్న శ్రీ జ్వాలాముఖి అమ్మవారి దేవస్థానానికి దాతలు లక్ష రూపాయల విరాళాన్ని సోమవారం అందజేశారు. శ్రీశ్రీశ్రీ జ్వాలాముఖిఅమ్మవారు, విఘ్నేశ్వర అభయాంజనేయస్వామివార్ల దేవస్థానం ట్రస్ట్‌కు ఆలయ అభివృద్ధి కోసం ఈ విరాళాన్ని అందజేశారు. ఆత్మకూరుకు చెందిన దివంగత కొలగాని సుబ్రహ్మణ్యం జ్ఞాపకార్ధం ఆయన ధర్మపత్ని కొలగాని అమ్మణ్ణమ్మ ఆధ్వర్యంలో అల్లుళ్ళు, కుమార్తెలు సుసర్ల నాగరాజు-సునందలక్ష్మి, చలంచర్ల శ్రీనివాస రావు (కోఆపరేటవ్‌బ్యాంక్ చీఫ్ మేనేజర్) సునీతలు ఒక లక్షరూపాయల విరాళాన్ని ఆలయ కమిటీ ప్రతినిధులకు అందజేశారు. దేవస్థానం ట్రస్ట్‌పేరుతో ఫిక్స్‌డ్‌బాండురూపంలో వారు అందజేశారు. దేవస్థాని అభివృద్ధికి లక్ష రూపాయల విరాళం అందించిన సుసర్ల నాగరాజు-సునందలక్ష్మి, చలంచర్ల శ్రీనివాసరావు, సునీత, కొలగాని అమ్మణ్ణమ్మలకు ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు. దాతలను ఈసందర్భంగా శాలువాలతో ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. శ్రీజ్వాలాముఖి అమ్మవాని కృపాకటాక్షాలు దాతలకు ఉండాలని వారు ఆకాంక్షించారు. వారు ఎల్లవేళలా ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సిరిసంపదలతో విలసిల్లాలని కూడా కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.

# బి.చిరువెళ్ళలో పోషణ్‌మా అవగాహనా సదస్సు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం బోయలచిరువెళ్ళలో సోమవారం పోషణ్‌మా మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా పౌష్టికాహార అవగాహనా సదస్సు నిర్వహించారు. ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత పర్యవేక్షణలో సూపర్‌వైజర్ జి.కస్తూరి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పౌష్టికాహార ప్రదర్శన నిర్వహించారు. సూపర్‌వైజర్ కస్తూరి, యునాని వైద్యాధికారి డాక్టర్ అబ్దుల్‌రజాక్‌లు ప్రసంగించారు. గర్భిణీలు, బాలింతలు, మహిళలు, చిన్నారులు తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. పౌష్టికాహార ప్రయోజనాలను గురించి వారు వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహార పధర్థాలతోపాటు తమకు అందుబాటులో లభించే పోషకవిలువల ఆహారాన్ని కూడా తీసుకోవాలని వారు సూచించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు దేవసేనమ్మ, కృష్ణకుమారి, శ్రీదేవి, రత్నమ్మ, దొరసానమ్మ, పలువురు గర్భిణీలు, బాలింతలు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



## మహాసరస్వతిదేవి అలంకారంలో అన్నపూర్ణాదేవి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో వెలసియున్న శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణాసమేత కాశీవిశ్వేశ్వ రాలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదవరోజైన సోమవారం కోలాహలంగా వైభవంగా కార్యక్రమాలను నిర్వహించారు. మూలా నక్షత్రం కావడంతో ప్రాధాన్యత కలిగి ఉన్నందున మహాపూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ మేళ్ళచెరువు శివ కుమార్‌శర్మ ఆధ్వర్యంలో ఉదయం నుండి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, కుంకుమార్చనలు, శ్రీలలితమహాచండీ హెూమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. సాయంత్రం అమ్మవారు శ్రీమహా సరస్వతిదేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. శివకుమార్‌శర్మ(శివయ్యస్వామి) ఆధ్వర్యంలో అమ్మవారికి పీఠార్చనపూర్వక సామూహిక లలితాసహస్రనామ కుంకు మార్చనను, తదితర కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు అధికంగా పాల్గొని తమ పాఠ్యపుస్తకాలను,పేనాలను సరస్వతిదేవి అలంకారంలో ఉన్న అమ్మవారివద్ద ఉంచి పూజ చేయించుకున్నారు. భక్తులు అధికంగా పాల్గొనగా మహిళా భక్తులు మరింతగా పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు మేళ్ళచెరువు సంతోష్‌కుమార్‌స్వామి, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నేడు మంత్రి ఆనం కార్యక్రమాలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మంగళవారం నెల్లూరు జిల్లాలో పర్యటిస్తారని ఆయన కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. మంగళవారం ఉదయం 10గంటలకు నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డితో కలిసి అమ్మవారికి సారెను సమర్పిస్తారని, 11.30గంటలకు నెల్లూరు నగరంలోని మూలాపేటలో శ్రీవేణుగోపాలస్వామి దేవస్థానంలో అభివృద్ధి పనులను పరిశీలిస్తారని వారు తెలిపారు. సాయంత్రం 4గంటలకు ఆత్మకూరులోని ఆర్అండ్‌బి అతిధిగృహంలో అధికారులతో సమావేశం నిర్వహించి ప్రజావిజ్ఞప్తులు స్వీకరిస్తారని, రాత్రి 8గంటలకు స్తానిక శ్రీశ్రీశ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొంటారని వారు పేర్కొన్నారు.

## ఎంఈఓ కార్యాలయానికి చేరిన పాఠ్యపుస్తకాలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి రెండో సెమిస్టార్ పాఠ్యపుస్తకాలు సోమవారం ఎంఈవో కార్యాలయానికి చేరినట్లు ఎంఈవో-2 టీశ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొత్తం 9,530 పాఠ్యపుస్తకాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. దసరా సెలవుల అనంతరం పాఠశాలలకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

## ఆ బాలుని పాఠశాలలో చేర్పించండి : కమిషనర్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ స్థానిక 20వ ఇస్కాన్ సిటీ ప్రాంతంలో హనుమాన్ జంక్షన్ ప్రాంతంలో యాచక వృత్తిలో ఉన్న ఒక బాలుడిని గమనించి మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిర్బంధ విద్య అమలులో భాగంగా వి.ఆర్ మున్సిపల్ హై స్కూల్‌లో చేర్పించేందుకు బాలుని తల్లిదండ్రులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. పై కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చేజర్ల మహేష్ బాబు నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రీయ పోషణ మాసం మహెూత్సవాల కార్యక్రమం

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 16వ తేదీ వరకు 8వ రాష్ట్రీయ పోషణ మాసం మహెూత్సవాల కార్యక్రమంలో భాగంగా నెల్లూరు అర్బన్, రూరల్ పరిధిలో సోమవారం కోటమిట్ట సెక్టర్ పరిధిలోని ఇరుగాళ్ళమ్మ సంఘం అంగన్వాడీ కేంద్రంలో నెల్లూరు అర్బన్, రూరల్ ఐసీడీఎస్ సీడీపీఓ టి.అరుణ ఆధ్వర్యంలో 8వ రాష్ట్రీయ పోషణ మాసం మహెూత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అభా ఐడి గురించి, ఈసీసీఈ డే, యాక్టివ్ అంగన్వాడి వర్కర్స్, ప్రీస్కూల్ ఉపాధ్యాయులు ఈసీసీఈపై ఉమ్మడి శిక్షణా కార్యక్రమాలు, సంఘంలో పాఠశాల సంసిద్ధత ప్రచారం, పాఠశాల పిల్లలకు సునితత్వ తరగతులు వీటిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాక్టివ్ సూపర్వైజర్ జి.కవిత, అంగన్వాడీ టీచర్లు, అంగన్వాడి హెల్పర్స్, తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి రెండు దీపారాధన టేబుల్ వితరణ

**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** శ్రీ చాముండేశ్వరి అమ్మవారి కుంబాభిషేకంలో నూతన ధ్వజస్తంభం ఏర్పాటు సందర్భంగా ధ్వజస్తంభం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో భక్తుల దీపారాధన అవసరాలు దృష్ట్యా, గంగపట్నం గ్రామస్తులు కర్పూరం శంకరయ్య జ్ఞాపకార్థం కర్పూరపు జ్యోతి కుమారుడు దినేష్, కుమార్తె సంయుక్త, దేవస్థానంకి స్టీల్‌తో తయారు చేసిన రెండు టేబుల్లు అందజేశారు. ఇందులో ఒకటి శ్రీ చాముండేశ్వరి అమ్మవారి వద్ద, రెండవది కాలభైరవ స్వామికి ఏర్పాటు చేసేటట్లు భక్తులు ఇబ్బంది లేకుండా దీపారాధన చేసుకునేందుకు వీలుగా తయారు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్య నిర్వహణ అధికారి తాతా శ్రీనివాసరావు, దేవస్థానం నూతన ధర్మకర్త మండలి గుండాల కృష్ణారెడ్డి, గుండాల మాధవరెడ్డి పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ గుండె ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి : కిమ్స్ వైద్యులు






## - కిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో 3కే వాక్ ర్యాలీ

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ప్రపంచ హృదయ దినోత్సవం వరల్డ్ హార్ట్ డే సందర్భంగా కిమ్స్ హాస్పిటల్ వారు నెల్లూరులోని గాంధీ బొమ్మ సెంటర్ నుండి కిమ్స్ హాస్పిటల్ వరకు గుండె వ్యాధులకు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించుటకై డాక్టర్స్, సిబ్బందిచే 3కే వాక్‌ను విజయవంతంగా నిర్వహించారు. 29.09.2025న వరల్డ్ హార్ట్ డే ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా ప్రజలకు గుండె వ్యాధులపై అవగాహన కల్పిస్తూ ముందుగా తీసుకోవాల్సిన, జాగ్రత్తలు, ఆహార నియమాలు, పాటించవలసిన శరీర వ్యాయామాలు గురించి తెలియజేస్తూ గాంధీ బొమ్మ సెంటర్ నుండి కిమ్స్ హాస్పిటల్ వరకు సోమవారం ఉదయం 6:30 నిమిషాలకు హార్ట్ అవేర్నెస్ 3కే వాక్‌ను కిమ్స్ హాస్పిటల్ నెల్లూరు వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ హాస్పిటల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.సతీష్ కుమార్, హెచ్ఓడి అండ్ చీఫ్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సిఎస్ శ్రీనివాసరాజు, సినియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సాహెబ్ గారు, సినియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ హెచ్ నాగరాజు రావు, సినియర్ కన్సల్టెంట్ కార్డియోథొరాసిక్ సర్జన్ డా.పి.లోకేష్, సినియర్ జనరల్ సర్జన్ డాక్టర్ పి.జగదీష్, కిమ్స్ హాస్పిటల్ సిబ్బంది, బొల్లినేని నర్సింగ్ కాలేజ్ స్టూడెంట్స్ సుమారుగా 400మంది పాల్గొని గుండెవేదలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఈ 3కే వాక్ విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిఎస్ శ్రీనివాసరాజు, డాక్టర్ సాహెబ్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ సతీష్‌కుమార్‌లు గుండె వ్యాధిగ్రస్తులకు కిమ్స్ హాస్పిటల్ నందు అందించినటువంటి ఎంతో క్లిష్టమైన చికిత్సల గురించి వివరిస్తూ వారు గత 25 సంవత్సరాలలో నెల్లూరు, చుట్టుపక్కల జిల్లాల ప్రజలకు అందించినటువంటి వైద్య సేవలు గురించి వివరించారు. మహానగరాలకు దీటుగా ఎటువంటి గుండె సమస్యల కైనా కిమ్స్ హాస్పిటల్ నందు తగినటువంటి అత్యవసర చికిత్సలను కూడా అంతర్జాతీయ స్థాయిలో అందిస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రజలకు అవగాహన కల్పించుటకై నిర్వహించినటువంటి ఈ 3కే వాక్‌ను విజయవంతం చేసినటువంటి కిమ్స్ హాస్పిటల్ డాక్టర్లకు సిబ్బందికి, నర్సింగ్ కాలేజీ విద్యార్థులకు డాక్టర్ రాజు, చిఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ సతీష్ కుమార్ తమ ధన్యవాదాలు తెలియజేశారు.

# 20వ డివిజన్‌లో పర్యటించిన కమిషనర్

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 20వ డివిజన్ ఇస్కాన్ సిటీ ప్రాంతంలో సోమవారం పర్యటించారు. నూతన భవనాలు అనుమతులు మేరకే నిర్మాణాలను చేపట్టేలా ఒక సచివాలయ వార్డు ప్లానింగ్ కార్యదర్శులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఖాళీ స్థలం పన్నులను పూర్తి స్థాయిలో చెల్లించి నిర్మాణాలు జరుపుకునేలా అవగాహన కల్పించాలని, ప్రతి ఒక్క నిర్మాణాన్ని అసెస్మెంట్ పరిధిలోకి తీసుకురావాలని సూచించారు. డ్రైను కాలువలలో క్రమం తప్పకుండా పూడికతీత పనులను చేపట్టి 24 గంటల్లోపు సిల్టును తొలగించాల్సిందిగా శానిటేషన్ విభాగం అధికారులను కమిషనర్ ఆదేశించారు. డ్రైను కాలువలను ఆక్రమిస్తూ ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని స్థానిక ప్రజలకు కమిషనర్ సూచించారు. డ్రైను కాలువలను ఆక్రమిస్తూ చేపట్టిన మెట్లు, ర్యాంపులు వంటి ఇతర నిర్మాణాలు పూడిక తీతకు అడ్డంకి ఉంటే తప్పనిసరిగా తొలగించి వేస్తామని కమిషనర్ హెచ్చ



రించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ చేజర్ల మహేష్‌బాబు, నగరపాలక సంస్థ శానిటేషన్, రెవిన్యూ, ఇంజనీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ దేవత తాళ్ళమ్మకు పూజలు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ముత్తుకూరు మండల కేంద్రం తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు బోలి గర్ల శ్రీనివాస్ యాదవ్ కుటుంబ సభ్యులు ఉభయకర్తలగా స్థానిక గ్రామ దేవత మారెమ్మ సహిత తాళ్ల పరమేశ్వరి (తాళ్ళమ్మ)కు విశేష పూజలు సోమవారం చేశారు. శరన్నవరాత్రి మహోత్సవాల్లో కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు విశేష పూజలు, భజన, ప్రసాదాలు పంపిణీ జరిగింది. భక్తిశ్రద్ధలతో బోలిగర్ల కుటుంబ సభ్యులు గ్రామ దేవతను పూజించారు. ఈ నేపథ్యంలో సాయంత్రం సరస్వతి దేవి అలంకరణతో గ్రామదేవత తాళ్ళమ్మ పూజలు అందుకున్నారు. విశేష పుష్పాలంకరణ జరిగింది. సాయంత్రం జరిగిన పూజ కార్యక్రమాల్లో ఉభయకర్తలు పాల్గొని పూజలు చేసి దర్శనం చేసుకున్నారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోలి గర్ల శ్రీనివాస్ యాదవ్ మేజర్ న్యూస్ తో మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి గ్రామ దేవత అనుగ్రహంతో మంత్రి పదవి చేకూరాలని పూజలు చేసి కోరుకున్నట్లు తెలియజేశారు. తాళమ్మ ఆశీస్సులతో ఎమ్మెల్యే సోమిరెడ్డికి మంత్రి పదవి వస్తుందని ఆశాభావంవ్యక్తం చేశారు. అదేవిధంగా మండల అధికార పార్టీ అధ్యక్షుడు నీలం మల్లికార్జున యాదవ్ తో పాటు గ్రామస్తులకు ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని పట్టణ అధ్యక్షులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి అమ్మవారిగా భువనేశ్వరి దేవి



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మూలాపేటలో వెలసియున్న శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామి ఆలయం నందు శ్రీ దేవి శరన్నవరాత్రుల సందర్భముగా సోమవారం ఉదయం నవావరణ పూజ జరిపారు. అమ్మవారి ఆలయంలో విశేషంగా పుష్పాలంకరణ చేశారు. ఉదయం చండీ హోమం అత్యంత వైభవంగా నిర్వహించారు. రాత్రి 7గంటలకు శ్రీ భువనేశ్వరి అమ్మవారు శ్రీ సరస్వతి అమ్మవారి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో సంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారని కార్యనిర్వహణాధికారి అర్వ భూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.

## నేషనల్ కరాటే డో ఛాంపియన్ షిప్‌లో నెల్లూరు విద్యార్థులు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నేషనల్ కరాటే డో ఛాంపియన్ షిప్ 1వ ఐఎఫ్ పోటీలు చెన్నైలో ఇండియా ఫెడరేషన్ ఆఫ్ కరాటే డో వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలకు కోచ్‌గా రెంషి పి.ఫణి బాలాజీ బ్లాక్ బెల్ట్, రెంషి మురళి కృష బ్లాక్ బెల్ట్ 6వ డాన్ వ్యవహరించారు. ముఖ్య అతిథులుగా ఏం.శ్రీనివాసులు, సుధాకర్, వి.శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

## సరస్వతి దేవిగా అమ్మవార్లు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి మండలంలోని పలు గ్రామాల్లో జరుగు తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగాఏడవ రోజు సరస్వతి దేవిగా ఆలయాల్లో అమ్మవార్లు లను విశేష అలంకరణలలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా సంతాన లక్ష్మి ఆలయంలోఅమ్మవారు, పార్వతి పరమేశ్వర ఆలయంలో అమ్మవారి ని సరస్వతి దేవిగా, భక్తులకు దర్శనం ఇచ్చారు. వేకువ జాము నుంచే భక్తులు ఆలయాలకు చేరుకుని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి కాయ కర్పూర నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అర్చకులు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు.

## సరస్వతీ దేవి అలంకారంలో కామాక్షమ్మ



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా అనంతసాగరం మండలం సోమశిల గ్రామంలోని శ్రీ కామాక్షి సమేత దేవాలయంలో సోమవారం అశ్వీజ శుద్ధ విద్య కామాక్షమ్మ అమ్మవారు భక్తులకు సరస్వతి దేవిగా అలంకారంలో దర్శనమిచ్చినట్లు ఆలయ ప్రధాన అర్చకులు రామకృష్ణశర్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీ కామాక్షి సమేత అమ్మవారుకు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి దేవిగా రాజరాజేశ్వరి అమ్మవారు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరం, దుర్గామిట్టలో వేం చేసియున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మ వారి దేవస్థానం నందు శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా సోమ వారం శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి మూలనక్షత్రం రోజున శ్రీ సరస్వతి అలంకారం చేయుట జరిగింది. శ్రీ సరస్వతి అలంకారంకు ఉభయకర్తలు గా బండారు మధుసూధన్ రెడ్డి, రజనీ, అమెరికా వారు వ్యవహరించారు. తదుపరి చిన్నపిల్లలకు పెన్స్, పలకలు పంచడం జరిగింది. అనంతరం సంపుటీకరణ చండీహోమం ఉభయకర్తలుగా గడ్డం రత్నయ్య, సుజాతమ్మ వ్యవహరించారు. శ్రీ సుందరేశ్వరస్వామి ఆలయము నందు శ్రీ లలితా కుంకుమార్చన / మహాన్యాసంకు ఉభయకర్తలుగా అమ్మనబ్రోలు శ్రీధర్ రెడ్డి, శ్రీకళ నెల్లూరు వారు వ్యవహరించారు. సాయంత్రం ప్రత్యేక పుష్పాలంకారంకు ఉభయకర్తలుగా ఏలూరు శివనారాయణ, శిరీష పెనుబర్తి వారు వ్యవహరించారు. విశేష సంఖ్యలో భక్తులు ప్రదక్షిణలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఉత్సవాల సందర్భంగా మంగళవారం ఉదయం 10 గంటలకు రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి శ్రీ అమ్మవారి దర్శనార్థం విచ్చేయుచున్నారు. ఆఖరి మూడురోజులు సెప్టెంబర్ 30, 01, 02 తేదీలలో అంతరాలయ ప్రదక్షిణాలు నిలిపివేయబడును. ఆలయంలో భక్తుల కొరకు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఆలయ సహాయ కమీషనరు, కార్యనిర్వహణాధికారి కోవూరు జనార్ధన్‌రెడ్డి, ఉత్సవ కమిటీ ఛైర్మన్ ఏలూరు శిరీష, మిగిలిన సబ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## లింగంగుంటలో శరన్నవ రాత్రి ఉత్సవాలు



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అనంతసాగర మండలం లింగంగుంట గ్రామంలోని చింతాలమ్మ, అంకాలమ్మ దేవస్థానంలో సోమవారం 7వరోజున దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉదయ కర్తగా విశ్రాంతి ఉపాధ్యాయులు మెట్టుకూరు సుబ్బారెడ్డి వ్యవహరించారు. చింతాలమ్మ, అంకాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సరస్వతి దేవిపూజ సందర్భంగా పిల్లలకు మెట్టుకూరు సుబ్బారెడ్డి దంపతులు పిల్లలకు నోటుబుక్స్, పెన్నాలు అందజేశారు.